క్లుప్తంగా

మర్యాద పూర్వక భేటీ



జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి

చింతలపూడి: తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగడవరం ఉప సర్పంచ్, పార్టీ జిల్లా సీనియర్ నేత ఎస్ రమేష్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం: స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు, ఉదయం 7 నుంచి 8 గంటల వరకు జంగారెడ్డిగూడెం మండలంలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఉగ్రదాడిని ఖండించిన ముస్లింల జేఏసీ

జంగారెడ్డిగూడెం: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గంలో ఉగ్రవాదుల దాడిని జంగారెడ్డిగూడెం ముస్లిం జేఏసీ తీవ్రంగా ఖండించింది. బిలాల్ మస్జిద్లో చనిపోయిన వారికి అల్లా స్వర్గ ప్రాప్తి కలిగించాలని వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బుధవారం జంగారెడ్డిగూడెంలో దువా చేశారు. షేక్ ముస్తఫా, టిప్ టాప్ బాజీ, షేక్ యాకూబ్, షేక్ ఆదిల్, ఎండి నబి, ఎండీ షాహిన్, షేక్ బాబు సాహెబ్, ఎండీ షఫీ, షేక్ రషీద్, షేక్ ముస్తాక్, షేక్ సుర సాహెబ్, సయ్యద్ సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

కొయ్యలగూడెం: తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని ఓ వీఆర్వోపై బోడిగూడెం గ్రామ పంచాయతీ పరిధి అంకాలగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కునపాము రాజారత్నం, సర్పంచ్ గడ్డియ్య, కె.వీరబాబు, పి.శ్రీనివాస్, సీహెచ్ నాగేశ్వరరావు, డి.గణేష్, జె.నాగమణి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లంచం లేకుండా వివిధ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 10 రోజుల్లో తమకు న్యాయం చేయకపోతే నిరాహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

టి.నరసాపురం: కామవరపుకోటకు చెందిన మోదుగుమూడి నాగరాజు (35) అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.జయబాబు బుధవారం తెలిపారు. నాగరాజు ఈ నెల 20న రాత్రి టి.నరసాపురం తన చిన్నమామ కందిమళ్ల సత్యనారాయణ ఇంటికి వచ్చి తిరిగి బయలుదేరి కామవరపుకోటకు వెళ్లలేదన్నారు. ఈ మేరకు ఈ నెల 22న స్థానిక పోలీసు స్టేషన్‌లో కందిమళ్ల సత్యనారాయణ ఫిర్యాదు చేశారని, నాగరాజు ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్ 94407 96676కు తెలియజేయాలని కోరారు.

పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ అధ్యక్షుడిగా కాకరపర్తి

కొయ్యలగూడెం: ఆంధ్రప్రదేశ్ రాజ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (జంగారెడ్డిగూడెం యూనిట్) అధ్యక్షుడిగా కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కాకరపర్తి స్వామి ఎంపికైనట్టు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన కె.యోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఎన్నికల పరిశీలకుడిగా సీహెచ్ గోపాలకృష్ణ బుధవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కె.మంగతాయారు. ప్రధాన కార్యదర్శిగా వి.ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కె.శ్రీనివాసరావు, నరసింహారావు, సభ్యులు ఎన్నికయ్యారని తెలిపారు.

నాగరాజు మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న గురునాథరావు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కుంజ నాగరాజు మృతికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నాగరాజు మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. జెట్టి వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రామ్మోహన్‌రావు, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

మే 10న మెగా లోక్ అదాలత్

చింతలపూడి : స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో మే 10న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు కోరారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు, ఎక్సైజ్ అధికారులతో లోక్ అదాలత్‌పై ఆయన సమీక్షించారు. సీఐ సీహెచ్ రాజశేఖర్, ఎక్సైజ్ సీఐ పి.అశోక్, ఎస్సైలు పాల్గొన్నారు.

‘పది’లో మెరిసిన విద్యా కుసుమాలు

- నత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు
- అధిక మార్కులతో విద్యార్థినుల హవా



కట్టా లావణ్య (579), బుట్టాయగూడెం



పొలిమేటి మెర్సీ (572), బుట్టాయగూడెం



చిలుకాబత్తుల సూర్య దీప్తి (586), కామవరపుకోట



కె.రమ్యశ్రీ సాయి (574), కామవరపుకోట



నల్లగోపు సామ్యుల్‌రాజు (573), వేగవరం



కుందవరపు పూజిత (571), శ్రీనివాసపురం



ద్రాక్షారపు మాన్విత (585), పోలవరం



పండితి కావ్య వెంకట మహాలక్ష్మి (582), పోలవరం



జి.మౌనిక (579), టి.నరసాపురం



ఎల్ వరుణ్‌సందేశ్ (578) టి.నరసాపురం



యాకుబ్ వలీ (569), లింగపాలెం



మద్దా సువర్ణ (553), ద్వారకాతిరుమల

బుట్టాయగూడెం: బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమాలు మెరిశాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కష్టపడిన చదివి మంచి మార్కులు సాధించి ఔరా అనిపించారు. బుట్టాయగూడెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు కట్టా లావణ్య 579/600 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లోనే మండలం ప్రథమ, పొలిమేటి మెర్సీ 572 మార్కులతో ద్వితీయ, ఎండీ సహానా 567 మార్కులతో తృతీయ స్థానాల్లో నిలిచారని హెచ్‌ఎం ఇరపా గంగాదేవి తెలిపారు. మండలంలో 15 ప్రభుత్వ పాఠశాల పరిధిలో 613 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 377 మంది అంటే 61 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెల్లం బాబూరావు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల పరిధిలో విద్యారోహిణి విద్యార్థి కె.అంజిబాబు 584 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు.

చింతలపూడిలో 70 శాతం ఉత్తీర్ణత

చింతలపూడి : పదో తరగతి పరీక్షల్లో మండల విద్యార్థులు 70 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ జి.రామారావు తెలిపారు. చింతలపూడి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1,285 మంది విద్యార్థులకు 1,017 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. స్థానిక సుబ్బరాజు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని కె.పూజిత 585/600 మార్కులు సాధించగా, ఇదే పాఠశాలకు చెందిన 8 మందికి 500కు పైగా మార్కులు సాధించారని చెప్పారు. ప్రభుత పాఠశాలలో గతేడాది 58 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 70 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పూజితను మరో ఎంఈఓ కిరణ్ బాబు అభినందించారు. సుబ్బరాజు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణను సత్కరించారు.

కె.కోట మండలంలో 83 శాతం ఉత్తీర్ణత

కామవరపుకోట: పది పరీక్షా ఫలితాల్లో మండలంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించామని ఎంఈఓలు డి.సుబ్బారావు, చిన్నం ప్రశాంత్ కుమార్ తెలిపారు. మొత్తం 7 ప్రభుత్వ, 7 ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం 692 మంది పరీక్ష రాయగా, 574 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 291 మంది బాలురు, 283 బాలికలు ఉన్నట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు 73 శాతం ఉత్తీర్ణత సాధించగా, స్థానిక జిల్లా పాఠశాలకు చెందిన విద్యార్థులు చిలుకాబత్తుల సూర్య దీప్తి 586 మార్కులతో మండల మొదటి స్థానం, కె.రమ్య శ్రీ సాయి 574 మార్కులతో ద్వితీయ, టోకూరి నిహారిక 568 మార్కులతో మూడో స్థానంలో నిలిచిందని వివరించారు.

జంగారెడ్డిగూడెంలో 70.01 శాతం ఉత్తీర్ణత

జంగారెడ్డిగూడెం: పది ఫలితాల్లో మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలో 797 మంది పరీక్షలకు హాజరుకాగా, 558 మంది ఉత్తీర్ణత సాధించారని, 70.01 శాతంగా నమోదైందని ఎంఈఓలు బి.రాముడు, జి.రాములు తెలిపారు. వేగవరం హైస్కూల్ నుంచి నల్లగోపుల సామ్యుల్‌రాజు 573, శ్రీనివాసపురం నుంచి కుందరవపు పూజిత 571, కేతవరం నుంచి ఎస్‌జేఎస్‌వీ దుర్గ 562 మార్కులు సాధించారు. వీరిని ఎంఈఓలతోపాటు హెచ్‌ఎంలు అభినందించారు. భాష్యం విద్యార్థులు వి.పల్లవి, సీహెచ్ వివేక్ వర్ధన్‌లు 592 మార్కులతో జంగారెడ్డిగూడెం బ్రాంచ్‌లో పథమ స్థానంలో నిలిచారని ప్రినిసపాల్ జె.సూర్యనారాయణ తెలిపారు. ప్రతిభ విద్యార్థులు కె.కువలేష్ 594 మార్కులతో స్కూల్ టాపర్‌గా, కె.హిమశ్రీ లలితాంబిక 592 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి తెలిపారు.

బాలికలదే పై చేయి

పోలవరం రూరల్: పది పరీక్షా ఫలితాల్లో మండలంలో బాలికలే పై చేయి సాధించారు. బాలికలు 67.48 శాతం, బాలురు 64.41 శాతం ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ సురేష్ బాబు తెలిపారు. మండల వ్యాప్తంగా 65.88 శాతం ఉతీర్ణత సాధించినట్లు చెప్పారు. గూటాల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని కాలంగి తన్మయి 562, పోలవరం హైస్కూల్ నుంచి సాయి సుధీర్ 550, చేగొండపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల నుంచి టి.దుర్గాప్రసాద్ 544 మార్కులు సాధించారని వివరించారు. స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ నుంచి డి.మాన్విత 585 మార్కులతో మండల ప్రథమ, పీకేవీఎం లక్ష్మి 582 మార్కులతో ద్వితీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు.



చింతలపూడి : విద్యార్థిని పూజితను అభినందిస్తున్న ఎంఈఓలు



కొయ్యలగూడెం : స్నేహ వర్షిణిని అభినందిస్తున్న డీవైఈఓ రామన్నదొర

కుక్కునూరులో 81.82 శాతం ఉత్తీర్ణత

కుక్కునూరు: పది ఫలితాల్లో మండల వ్యాప్తంగా 81.82 ఉత్తీర్ణత శాతం సాధించినట్టు ఎంఈఓ తెల్లం బాబూరావు తెలిపారు. హైస్కూళ్ల వారీగా అమరవరం 82.86 శాతం, చీరవెళ్లి 56.52 శాతం, కుక్కునూరు 63.46 శాతం, గిరిజన ఆశ్రమ పాఠశాలలు కుక్కునూరు 86.84 శాతం, మాధవరం 88.88 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. కేజీబీవీ వేలేరులో 100 శాతం ఉత్తీర్ణత, కేజీబీవీ కుక్కునూరులో 97 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలోని కేజీబీవీ విద్యార్థులు కారం లిఖిత 509, పగిళ్ల ప్రణీత 507, చీరవెల్లి పాఠశాల దాసరి అక్షయ 514 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

కొయ్యలగూడెంలో 70.55 శాతం ఉత్తీర్ణత

కొయ్యలగూడెం: 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 747మంది పరీక్షలకు హాజరు కాగా, 527 మంది ఉత్తీర్ణత సాధించారు. 594 మార్కులతో కొయ్యలగూడెం మండలం టాపర్‌గా వెంకటపతిరాజు విద్యా సంస్థల విద్యార్థిని పసుపులేటి స్నేహవర్షిణి నిలిచింది. ప్రభుత్వం హైస్కూల్స్ నుంచి పరింపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి తోట భార్గవి లక్ష్మీ దుర్గ 580 మార్కులు సాధించింది. జెడ్పీ హైస్కూల్ బయ్యన్నగూడెం విద్యార్థి కందుల నోషిత 576 మార్కులు, పరింపూడి బాలికల హైస్కూల్ విద్యార్థి సరిపల్లి మంగాదేవి 559 మార్కులు టాపర్స్‌గా నిలిచారని ఎంఈఓలు జె.సురేష్‌బాబు, సీహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలో 70.55 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

టి.నరసాపురంలో 61 శాతం ఉత్తీర్ణత

టి.నరసాపురం: పది ఫలితాల్లో టి.నరసాపురం హైస్కూల్, బొర్రంపాలెం జీఎస్‌ఆర్ ప్రైవేటు స్కూల్, అప్పలరాజుగూడెం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పసుపులేటి ఆశా శ్రీ శౌర్య, బొర్రంపాలెం జీఎస్‌ఆర్ విద్యా సంస్థ నుంచి జి.మౌనికలు 579 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల విద్యార్థి ఎల్ వరుణ్‌సందేశ్ 578 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలంలో 61 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ టి.రామ్మూర్తి తెలిపారు.

లింగపాలెంలో 80.7 శాతం ఉత్తీర్ణత

లింగపాలెం : పదో ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ హైస్కూల్స్‌లో 80.7 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ కె.రామారావు తెలిపారు. 8 హైస్కూళ్లకు చెందిన 383 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 309 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ధర్మాజీగూడెం జెడ్పీ జనరల్ హైస్కూల్ విద్యార్థి షేక్ యాకుబ్‌వలీ 569 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించాడన్నారు. యాకుబ్ వలీని హెచ్‌యం, ఉపాధ్యాయులు, ఎంఈఓ అభినందించారు.

ద్వారకాతిరుమలలో 74.19 శాతం ఉత్తీర్ణత

ద్వారకాతిరుమల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది పరీక్షా ఫలితాల్లో 74.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి మద్దా సువర్ణ 553 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. జి.కొత్తపల్లి ఓరియంటల్ పాఠశాల నుంచి కుక్కల రాజేష్ 552, తిమ్మాపురం పాఠశాల నుంచి తోకల శాంతి 550 మార్కులు సాధించింది.

‘డీపాల్’ విద్యార్థుల ప్రతిభ



ఎం సాయి పూజిత



కె.హర్ష వర్ధన్



కె.సాయి చంద్ర శేఖర్

ద్వారకాతిరుమల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో డీపాల్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వారకాతిరుమల మండలంలో మొత్తం 6 ప్రైవేట్ పాఠశాలల్లో 213 మంది పరీక్ష రాయగా, 186 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎం.నాగులపల్లి పంచాయతీ ద్వారకానగర్‌లోని డీపాల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థిని ఎం సాయి పూజిత 590, కె.హర్ష వర్ధన్ 589, కె.సాయి చంద్ర శేఖర్ 587 మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని ప్రిన్సిపాల్ ఫాదర్ నెల్సన్ జాన్ తెలిపారు. ఉత్తీర్ణులైన వారిని ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.


మాజీ హోం మంత్రి వనిత పరామర్శలు



సురేష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వనిత

ద్వారకాతిరుమల: మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తల కుటుంబాలను మాజీ హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తానేటి వనిత బుధవారం పరామర్శించారు. తిరుమలంపాలెంలో సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్ తండ్రి అబ్రహం, సూర్యచంద్రరావుపేటలో చింతపల్లి వీరాంజనేయులు తండ్రి, మలసానికుంటలో కొండేపూడి గంగరాజు, దొరసానిపాడులో పోలుబోయిన సురేష్, అలాగే మట్టా వెంకట్రావు తండ్రి, కొమ్మరలో కేవీఆర్ తండ్రి, కోడిగుడెంలో రాజులపాటి మంగారావు ఇటీవల మృతి చెందారు. వనిత బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారిని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తిరుమలంపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న అద్దంకి లక్ష్మణరావును పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాపనేని వాసు, పోల్కంపల్లి అనీల్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, చెలికాని బుల్లియ్య, దాసరి రాంబాబు, మల్లెపూడి నాగమణి, భోగరాజు సాయికృష్ణ, గుర్రాల లక్ష్మణ్, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, షేక్ మస్తాన్ భాషా, దాకారపు అగ్గియ్య, దొప్పసాని రాంబాబు, లక్కాబత్తుల సిద్ధిరాజు, మద్దిపాటి చిన్న సోమేశ్వరరావు, డిజే రాజు, చిలకా సతీష్, జానీ, దొప్పసాని రాధాకృష్ణ, కొడుదుల ప్రసాద్, ఆకుర్తి సత్యనారాయణ, అబ్బులు, గ్రంధిపాముల వెంకటేశ్వరరావు, పులపాకుల ఏసు, భీమడోలు చిరంజీవి తదితరులున్నారు.

కమనీయం.. శ్రీనివాస కల్యాణం



కల్యాణ మూర్తులకు హారతులిస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల: శ్రీవారి దత్తత ఆలయమైన లక్ష్మీపురం శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితులు, ఆగమ విద్యార్థుల వేద మంత్రోచ్చరణల నడుమ జరిగిన ఈ కల్యాణ తంతు భక్తులకు నేత్రపర్వమైంది. దేవస్థానం తరపున స్వామివారికి ఆలయ ఈఓ ఎన్‌వీ సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవార్లకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అర్చకులు, పండితులు స్వామి, అమ్మవార్లకు నీరాజనాలు సమర్పించి కల్యాణ తంతును ప్రారంభించారు. సుముహూర్త సమయంలో నూతన వధువరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపజేసి, మాంగల్యధారణ, తలంబ్రాల వేడుకలను భక్తుల గోవింద నామస్మరణల నడుమ వైభవంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు



నాగయ్య మాస్టారు దంపతులను సత్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు

ద్వారకాతిరుమల: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అంకిత భావంతో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడికీ సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ-1 డి.సుబ్బారావు అన్నారు. మండలంలోని దొరసానిపాడు ఎంపీయూపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన కాటూరి నాగయ్య మే నెలలో పదవీ విరమణ పొందనున్నారు. వేసవి సెలవులు కావడంతో నాగయ్య పదవీ విరమణ అభినందన సభ బుధవారం స్థానిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు కె.రాజారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ-1, -2 సుబ్బారావు, పరసా వెంకట్రావు, యూటీఎఫ్ నేతలు నాగయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు, జి.దేవానందరావు, బి.జయరాజు, కట్టా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రత్నాజీ, సోమశేఖర్, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

పోలవరం రూరల్: కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి మద్దతుగా కూటమి నాయకులు పోలవరం గ్రామంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.